# ఉత్తమ తహసిల్దార్‌గా బాపట్ల తహసిల్దార్ షలీమా

**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఆగస్టు 15**

రెవిన్యూ శాఖలో ప్రజలకు అందిస్తున్న సేవలు గాను ఉత్తమ తహసిల్దార్ గా బాపట్ల జిల్లా కలెక్టర్ బాపట్ల తహసిల్దార్ షలిమా ను ఎంపిక చేశారు. స్వతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని బాపట్ల మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటుచేసిన వేడుకలలో తహసిల్దార్ షలీమాకు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి, బాపట్ల జిల్లా కలెక్టర్ వెంకట మురళి, జిల్లా ఎస్పీ తుషార్ డూడి, బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు, చీరాల ఎమ్మెల్యే కొండయ్య చేతుల మీదుగా ఉత్తమ తహసిల్దార్ గా ప్రశంసా పత్రాన్ని తహసిల్దార్ కు అందజేశారు. రానున్న రోజుల్లో మరిన్ని సేవలందించి రెవెన్యూ శాఖకు మంచి పేరు తీసుకురావడంతో పాటు మరెన్నో అవార్డులు పొందాలని ఆమెను అభినందించారు.



పెన్ పవర్
గుంటూరు । బాపట్ల । పల్నాడు

# సమర్ధ, బలమైన నాయకత్వంతోనే సమగ్రాభివృద్ధి

**79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలో పలుచోట్ల నిర్వహించిన ఆగస్ట్ 15 వేడుకల్లో పాల్గొని జాతీయపతాకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలన్న ముఖ్యమంత్రి సంకల్పానికి, ప్రధాని మోదీ అండగా నిలిచారు . ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ రాష్ట్ర ప్రగతి, ప్రజా సంక్షేమానికి ఎనలేని ప్రాధాన్యత ఇస్తున్నారు.**









**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఆగస్టు 15:**

సమర్ధవంతమైన, బలమైన నాయకత్వం ఉన్నప్పుడే భారతదేశంతో పాటు రాష్ట్రాలు సమగ్రాభివృద్ధి చెందుతాయని, ముఖ్యమంత్రి చంద్రబాబు నేత్రత్వంలో, కూటమిప్రభుత్వ ఏడాది సుపరిపాలనలో రాష్ట్రం గత పాలకుల విధ్వంసం నుంచి బయపటడి సుస్థిరప్రగతి దిశగా పరుగు ప్రారంభించిందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, పార్టీ కార్యాలయంలో ప్రత్తిపాటి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పలుచోట్ల ప్రసంగించారు. తొలుత స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసిన ప్రత్తిపాటి, కార్యాలయ సిబ్బంది.. ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. 140 కోట్ల జనాభా ఒక్కతాటిపై నిలబడటమే మనదేశ సమగ్రతకు, సార్వభౌమత్వానికి బలమన్న ప్రత్తిపాటి.. పొరుగుదేశాలు ఉగ్రవాదంతో కవ్వింపుచర్యలకు పాల్పడటాన్ని కట్టడి చేయడంలో ప్రధాని మోదీ సమర్ధవంతంగా పనిచేశారని ప్రత్తిపాటి కొనియాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ లు రాష్ట్ర ఆదాయం పెంపుతో పాటు, ప్రజలకు మంచి సంక్షేమాన్ని అందించేందుకు శక్తివంచన లేకుండా పనిచేస్తున్నారని ప్రత్తిపాటి చెప్పారు. చంద్రబాబు ప్రవేశపెట్టిన సూపర్-6 పథకాలు.. నియంత్రత్వ.. నిరంకుశ విధానాల్లో మగ్గిపోతున్న పెత్తందారులకు మింగుడుపడటం లేదని, అటువంటి వారికి ప్రజలే తగిన బుద్ధిచెప్పాలని ప్రత్తిపాటి పరోక్షంగా వైసీపీకి చురకలంటించారు.

**చంద్రబాబు సంకల్పానికి మోదీ అండగా నిలిచారు**

పోలవరం పూర్తితో నదుల్ని అనుసంధానించాలనుకుంటున్న చంద్రబాబు సంకల్పానికి ప్రధాని మోదీ అండగా నిలవడం శుభపరిణామమన్నారు. రాష్ట్రంలో పేదరిక నిర్మూలన దిశగా సాగుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతి ఆలోచన కార్యరూపం దాల్చాలని, రాష్ట్రంలోని పేదలు ఆర్థికంగా ఉన్నతస్థానాలకు చేరాలన్న చంద్రబాబు కల సాకారం కావాలని ప్రత్తిపాటి ఆకాంక్షించారు.

**పేద, మద్య తరగతి వర్గాలకు త్వరలోనే ఇంటిస్థలాలు...**

ఇంటిస్థలం..ఇళ్లు లేని నిరుపేదలకోసం త్వరలోనే కూటమిప్రభుత్వం ఉచితంగా ఇళ్ల స్థలాలు అందించనుందన్న ప్రత్తిపాటి.. త్వరలోనే ఆ దిశగా పేద, మధ్యతరగతి వర్గాలకు శుభవార్త చెబుతుందన్నారు. గత పాలకుల మతలేని ఆలోచనలతో తలెత్తిన భూవివాదాలు, సర్వే సమస్యల పరిష్కారం దిశగా కూటమిప్రభుత్వం వేగంగా అడుగులేస్తోందని, గతపాలకులు చేసిన తప్పుల్ని సరిదిద్ది... ప్రజల ఆస్తులు, భూముల్ని యథాతథంగా వారికి అప్పగిస్తుందని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. తహసీల్దార్ కార్యాలయంలో జాతీయ పతాకావిష్కరణ అనంతరం ప్రత్తిపాటి స్థానిక ఏరియా ఆసుపత్రిలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొని వైద్యసిబ్బంది, రోగులతో మాట్లాడి వారికి శుభాకాంక్షలు తెలియచేశారు. అనంతరం బ్రిగ్ మోడల్ హైస్కూల్లో జాతీయ జెండాను ఆవిష్కరించి, తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో జరిగిన స్వాతంత్ర్యదినోత్సవ వేడుకల్లో పాల్గొని పార్టీశ్రేణులను ఉద్దేశించి ప్రసంగించారు. మున్సిపల్ కార్యాలయం.. వ్యవసాయమార్కెట్ యార్డ్ లో జరిగిన జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొని చివరిగా శారదా జిల్లా పరిషత్ హైస్కూల్లో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొని విద్యార్థినీ విద్యార్థులతో కలిసి జాతీయజెండాను ఎగరవేశారు. ఎందరో మహనీయులు, త్యాగమూర్తులు తమ జీవితాలు పణంగా పెట్టి మనకు అందించిన స్వాతంత్ర్యాన్ని భావితరాలు కంటికి రెప్పలా కాపాడాలని ప్రత్తిపాటి విద్యార్థులకు సూచించారు. అనంతరం వారితో ముచ్చటించిన ప్రత్తిపాటి, పాఠశాల స్థితిగతులు, విద్యాబోధన, ఉపాధ్యాయుల పనితీరు, మధ్యాహ్నభోజనం.. తల్లికి వందనం అంశాలపై వారికి అవగాహన కల్పించారు. చివరిగా విద్యార్థినీ విద్యార్థులకు స్వీట్లు పంచడంతో ప్రత్తిపాటి పంద్రాగస్ట్ వేడుకల్ని ముగించారు. పలుచోట్ల జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే ప్రత్తిపాటితో పాటు.. మున్సిపల్, గ్రామ, మండలస్థాయి నాయకులు, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ శక్తి పథకంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభం

**ప్రారంభించిన నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు**




**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి ఆగస్టు 15**

మహిళా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు అన్నారు. శుక్రవారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మహిళల సాధికారత కోసం చేపట్టిన అత్యంత ప్రతిష్ఠాత్మకమైన 'స్త్రీ శక్తి' పథకం పల్నాడు జిల్లాలో ఘనంగా ప్రారంభమైంది. నరసరావుపేట లోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఈ కార్యక్రమం ప్రారంభమైంది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు మాట్లాడుతూ ఈ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా మహిళలు, బాలికలు మరియు ట్రాన్స్‌జెండర్ వ్యక్తులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఏ పి ఎస్ ఆర్ టి సి) బస్సులలో ఉచితంగా ప్రయాణించే అవకాశం కల్పించబడిందని అన్నారు. స్త్రీ శక్తి పథకం కింద, (ఏ పి ఎస్ ఆర్ టి సి) నిర్వహించే ఐదు రకాల బస్సు సేవలైన పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్, మరియు ఎక్స్‌ప్రెస్ సర్వీసులలో ఉచిత ప్రయాణ సౌకర్యం అందుబాటులో ఉంటుందని అన్నారు. రాష్ట్రంలోని 2.62 కోట్ల మహిళలు ఈ పథకం ద్వారా ప్రయోజనం పొందనున్నారని ప్రభుత్వం అంచనా వేసిందని. (ఏ పి ఎస్ ఆర్ టి సి) యొక్క మొత్తం 11,449 బస్సులలో 74 శాతం, అనగా సుమారు 8,456 బస్సులు ఈ పథకం కింద ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని అందిస్తాయన్నారు. పల్నాడు జిల్లాలో మొత్తం 439 బస్సులలో 360 బస్సులు ఈ పథకం కింద ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని అందిస్తాయని అన్నారు. ఈ సౌకర్యాన్ని పొందేందుకు ఆంధ్రప్రదేశ్ నివాసితులైన మహిళలు మరియు ట్రాన్స్‌జెండర్ వ్యక్తులు ఆధార్ కార్డు, ఓటరు గుర్తింపు కార్డు, రేషన్ కార్డు లేదా డ్రైవింగ్ లైసెన్స్ వంటి చెల్లుబాటు అయ్యే గుర్తింపు కార్డును కండక్టర్‌కు చూపించాలని అన్నారు. ఈ పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీ కృష్ణ దేవరాయలు, నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు, జిల్లా కలెక్టర్ పి. అరుణ్ బాబు, మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ చదలవాడ అరవింద బాబు స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని అధికారికంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. మహిళలు బస్సులలో ఉచిత ప్రయాణం చేస్తూ బస్టాండ్ నుంచి పలనాడు బస్టాండ్ సెంటర్ వరకు బస్సులతో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ప్రముఖులు పాల్గొన్నారు.





## జాతీయ జెండాకు సాల్యూట్ చేస్తున్న ఆజాద్ ముస్లిం కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ నాగుల్ మీరా మరియు కమిటీ ప్రతినిధులు

**విజయవాడ రూరల్, పెన్ పవర్, ఆగస్ట్ 15:**

విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం అజిత్ సింగ్ నగర్ ఆజాద్ ముస్లిం కమిటీ 59వ డివిజన్ ప్రధాన కార్యదర్శి పఠాన్ సుభాని ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు రిజ్వాన్ మసీద్ ఎదురు ఉన్న ఆజాద్ ముస్లిం కమిటీ దిమ్మ వద్ద ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆజాద్ ముస్లిం కమిటీ రాష్ట్ర అధ్యక్షులు షేక్ నాగుల్ మీరా ముందుగా త్రివర్ణ పతాకం ఎగురవేసిన స్వీట్లు పంపిణీ చేశారు అనంతరం ఆజాద్ ముస్లిం కమిటీ రాష్ట్ర అధ్యక్షులు షేక్ నాగుల్ మీరా మాట్లాడుతూ బ్రిటిష్ పరిపాలన నుంచి భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చేందుకు జరిగిన అనేకమైన పోరాటాల్లో ఎందరో దేశభక్తులు, మౌలానాలు ఉల్మాలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు ప్రపంచ రాజకీయాల నేపథ్యంలో ను భారతీయ స్వాతంత్ర్య పోరాటాల ఫలంగానూ దేశానికి 1947 ఆగస్టు 14 అర్ధరాత్రి సమయంలో మనకు స్వాతంత్రం వచ్చింది అని తెలిపారు స్వాతంత్ర్య సాధించుకోకముందు మనం ఎలాగైతే కులమతాలకు అతీతంగా కలిసి ఉన్నామో మరి అప్పుడు ఇప్పుడు ఎప్పటికైనా సరే మన గొంతులో ఊపిరి ఉన్నంతవరకు హిందూ ముస్లిం క్రిస్టియన్ భాయ్ భాయ్ లాగానే ఉందామని ఈ సందర్భంగా అందరికి తెలియజేశారు కలిసి ఉంటే కలదు సుఖం అని మన పెద్దలు చెప్తా ఉంటారు కలిసి ఉంటే మనల్ని ఎవ్వరు ఏమి చేయలేరు కొన్ని స్వార్థ ప్రయోజనాల కోసం కొన్ని రాజకీయ పార్టీలు నాయకులు కులమతాలకు చిచ్చులు పెట్టే కార్యక్రమం చేస్తా ఉన్నారు ఆ నాయకులు ఆ రాజకీయ పార్టీల బారిన పడకుండా మనమందరం అన్నదమ్ముల వలె కలిసి ఉండాలని విజ్ఞప్తి చేశారు భరతమాత స్వేచ్ఛ స్వాతంత్ర్యం కోసం సామ్రాజ్యవాద సంకెళ్లు తెంపి జీవితాలను ధారపోసి ఎందరో పోరాట యోధులందరినీ స్మరించుకుంటూ వారు చూపించినటువంటి మార్గంలో మనమందరం పైనిద్దాం ప్రపంచ నలుమూలలా ఉన్న సోదర సోదరీమణులు అందరికీ మా కమిటీ సభ్యులందరికీ రాష్ట్ర అధ్యక్షులు షేక్ నాగుల్ మీరా 79వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆజాద్ ముస్లిం కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మౌలానా షేక్ సాజిద్ అలీ, రాష్ట్ర ఉపాధ్యక్షులు యం డి కలేషా, రాష్ట్ర ప్రోగ్రాం కోఆర్డినేటర్ సయ్యద్ మౌలాలి, రాష్ట్ర కమిటీ సభ్యులు సోహెబ్ , నగర అధ్యక్షులు సిలార్ బేగ్ , నగర ఉపాధ్యక్షులు నాగూర్ మీరావలి, నగర మహిళా ప్రధాన కార్యదర్శి గుల్ నాజ్ బేగం, సెంట్రల్ మహిళా అధ్యక్షురాలు షేక్ రజియా,59 వ ఉపాధ్యక్షులు నాగుల్ మీరా ,61 డివిజన్ ప్రధాన కార్యదర్శి యం డి రఫీ,57వ డివిజన్ ప్రధాన కార్యదర్శి మల్లికా బేగం, స్థానిక పెద్దలు చాంద్ బాషా, అల్లాద్దీన్ ,సాయిబ్బి, అస్మతునిసా,యూత్ నాయకులు చాన్ భాషా ,ఇర్ఫాన్ , ముజక్కిర్, మున్న,చిన్నారులు జనగణమన వందేమాతర గీతాలు ఆలపించారు తదితర కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.





# పేటలోగంజాయి ముఠా అరెస్ట్

**రూ. 2.44 లక్షల విలువైన గంజాయితో పాటు బంగారం స్వాధీనం**

**చాక చక్యంగా వ్యవహరించి కేసులను చేదించిన సీ ఐ బి.సుబ్బానాయుడు ను అభినందించిన పల్నాడు జిల్లా యస్.పి.**

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఆగస్టు 15:**

పట్టణంలో మరియు చుట్టుపక్కల ప్రాంతాల్లో గంజాయి అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగాన్ని అరికట్టేందుకు పల్నాడు జిల్లా పోలీసులు చేపట్టిన ప్రత్యేక ఆపరేషన్‌లో భారీ విజయం సాధించారు. గంజాయి అక్రమంగా అమ్ముతున్న 7 మందితో పాటు, గంజాయి తాగుతున్న 11 మందిని చిలకలూరిపేట రూరల్ పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి రూ. 2.44 లక్షల విలువైన 2.44 కిలోల గంజాయి, రూ. 3,500 నగదు, 5 సెల్ ఫోన్లు మరియు సుమారు 117 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు.

**పోలీసుల చాకచక్యంతో అదుపులోకి నిందితులు**

పల్నాడు జిల్లా ఎస్పీ ఆర్. శ్రీనివాసరావు ఆదేశాల మేరకు నరసరావుపేట ఇన్‌ఛార్జి డీఎస్పీ ఎం. హనుమంతరావు పర్యవేక్షణలో చిలకలూరిపేట రూరల్ సీఐ బి. సుబ్బానాయుడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. చిలకలూరిపేట, నాదెండ్ల మరియు పరిసర ప్రాంతాల్లో గంజాయి అక్రమ కొనుగోళ్లు, అమ్మకాలపై నిఘా ఉంచారు.



ఈ క్రమంలో, నాదెండ్ల ఎస్.ఐ. జి. పుల్లారావుకు అందిన పక్కా సమాచారంతో పోలీసులు గణపవరం గ్రామంలోని ప్రసన్న వంశీ కృష్ణ స్పిన్నింగ్ మిల్లు దగ్గర దాడి చేశారు. అక్కడ గంజాయి అమ్ముతున్న నలుగురు మరియు కొనుగోలు చేస్తున్న 11 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

**నిందితుల పూర్తి వివరాలు**

అరెస్ట్ అయిన నిందితులలో గంజాయి వ్యాపారం చేస్తున్న అన్నంరాజు ఈశ్వర సాయి కుమార్, నెలపాటి ఠాగూర్, షేక్ హుస్సేన్ బాషా, షేక్ బాజీ, పల్లపు నాగ మరియు మరొకరిని పోలీసులు గుర్తించారు. వీరిలో కొందరిపై గతంలో హత్య, గంజాయి రవాణా, హత్యాయత్నం వంటి కేసులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. అలాగే, గంజాయి తాగుతున్న కుంటాల రవి తేజ, నీలం సూర్య, పల్లపు కళ్యాణ్ కుమార్, తెప్పలి వెంకటేష్, గుద్దంటి సురేష్, సింగంశెట్టి ప్రవీణ్ కుమార్, షేక్ జాన్ భాషా, సొంటినేని పవన్ కళ్యాణ్, పులగం సాయి వెంకటేవ్, నక్కల యేసు బాబు, నాగండ్ల ఆదిత్య పందు మరియు మరికొందరిని అదుపులోకి తీసుకున్నారు.

**పోలీసులకు ఉన్నతాధికారుల అభినందనలు**

ఈ కేసును చాకచక్యంగా ఛేదించిన చిలకలూరిపేట రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బి. సుబ్బానాయుడు, నాదెండ్ల ఎస్.ఐ. జి. పుల్లారావుతో పాటు పోలీస్ సిబ్బంది ఏ.ఎస్.ఐ.లు డి. రోసిటాబు, జి.వి. సుబ్బారావు, పి. రమేష్, హెడ్ కానిస్టేబుళ్లు కె. దేవరాజు, జె. శ్రీధర్, ప్రసాద్, అనిల్ కుమార్, వెంకట రావు, పీసీ/ఎం. ఇర్మియ, శివ ప్రసాద్, గౌతం, కిషోర్, విద్యా సాగర్, ఎం. రత్న కిషోర్, రంగా నాయక్ మరియు హెచ్‌జీ కె. మధుబాబులను పల్నాడు జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు అభినందించారు.

## స్వాతంత్రోద్యమంలో గుంటూరు నేలది చెరగని ముద్ర: మంత్రి లోకేశ్



**పెన్ పవర్, గుంటూరు, ఆగస్టు.15**

ఉత్సవాలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ గారికి మొక్కను అందించి స్వాగతం తెలుపుతున్న నగర కమిషనర్ పులి శ్రీనివాసులు. మంత్రి లోకేశ్ మార్పు మననుంచే మొదలు కావాలన్న మంత్రి.. గాంధీజీ మనకిచ్చిన పవర్ ఫుల్ వెపన్ అహింస అని మన దేశ పవర్ ఫుల్ మిస్సైల్ ప్రధాని నరేంద్ర మోదీ అన్న లోకేశ్.. గత 5ఏళ్ల చీకటిపాలనలో రాష్ట్రం 30ఏళ్లు వెనక్కి వెళ్లిందని విమర్శ.. డబుల్ ఇంజన్ సర్కారుతో విజయవంతంగా తొలిఅడుగు వేశామన్న మంత్రి.. గుంటూరు జిల్లాలో జరుగుతున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొనడం నా అదృష్టంగా భావిస్తున్నాను.మన జిల్లాలోని పెదనందిపాడులో సహాయ నిరాకరణ ఉద్యమం జరిగింది.సైమన్ కమిషన్‌కు వ్యతిరేకంగా గుంటూరు, తెనాలిలో ఆందోళనలు జరిగాయి. క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని తెనాలికి చెందిన ఏడుగురు ప్రాణ త్యాగం చేశారు. మంగళగిరిలో స్వాతంత్ర్య దినోత్సవంలో పాల్గొన్న ప్రముఖులు, ఆనాటి ఘట్టాలను గుర్తు చేస్తూ ఒక మ్యూజియంను ఏర్పాటు చేయబోతున్నాం. స్వాతంత్రోద్యమంలో చెరగని ముద్ర స్వతంత్ర పోరాటంలో గుంటూరు నేలది చెరగని ముద్ర. మన జిల్లాకు చెందిన దుగ్గిరాల గోపాలకృష్ణయ్య,కన్నెగంటి హనుమంతు.

## శ్రీ చక్ర సిమెంట్ కర్మాగారము లో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**పెన్ పవర్ కారంపూడి ఆగస్టు 15**

కారంపూడి పట్టణ శివారులోని శ్రీ చక్ర సిమెంట్ కర్మాగారములో శు క్రవారం ఘనంగా 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. అనంతరం కర్మాగారములో ప్లాంట్ ఇన్చార్జ్ రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో భారతదేశ జాతీయ పతాకమును ఆవిష్కరించారు. అనంతరం రాజేంద్రప్రసాద్ రాష్ట్ర ప్రజలకు 79వ స్వాతంత్ర దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతోమంది యోధుల ప్రాణ త్యాగాల వలనే మనకు స్వాతంత్ర్యం వచ్చిందని ఆయన తెలియజేశారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విభాగముల అధిపతులు, కార్మికులు తదితరులు పాలుగోన్నారు.

## మహనీయుల త్యాగఫలంతోనే స్వాతంత్రం

### తాహసిల్దార్ వెంకటేష్ నాయక్

**పెన్ పవర్ కారంపూడి ఆగస్టు 15**

ఎంతో మంది మహనీయుల త్యాగఫలంతోనే దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందని తాహసిల్దార్ వెంకటేశ్వర్లు నాయక్ అన్నారు. కారంపూడి లోని తాహసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన జాతీయ జెండాను ఎగురవేసి, గౌరవ వందనం సమర్పించారు. అనంతరం మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతోమంది మహానుభావులు బ్రిటిష్ వారిపై యుద్ధం యుద్ధం చేసి ప్రాణాలు సైతం అర్పిస్తేనే స్వాతంత్రం వచ్చింది అన్నారు. ఆ రోజుల్లో ఎవరు స్వార్ధాలు చూయించకుండా ప్రతి ఒక్కరు యుద్ధంలో పాల్గొని మనకు స్వాతంత్రం తెచ్చారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పలు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తాసిల్దార్ కార్యాలయం సిబ్బంది తదితరులు పాలుగోన్నారు.



# స్త్రీ శక్తి అమలుతో కువిమర్శలు చేసే నోళ్లు శాశ్వతంగా మూతపడతాయి

### సూపర్ -6 లో కీలక పథకం అమలుతో ముఖ్యమంత్రి మహిళలకు కొత్తవరం అందించారు : ప్రత్తిపాటి

### స్త్రీ శక్తి పథకం ప్రారంభించి, మహిళలతో కలిసి బస్సులో ప్రయాణించిన మాజీమంత్రి ప్రత్తిపాటి







**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఆగస్టు 15:**

సూపర్ – 6లో కీలకమైన స్త్రీశక్తి (మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం) పథకాన్ని గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ లు నేడు ప్రారంభించి రాష్ట్ర మహిళలకు కొత్త వరం అందించారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. ప్రభుత్వం నేడు సగర్వంగా.. సంతోషంగా ప్రారంభించిన స్త్రీ శక్తి పథకం ప్రారంభోత్సవంలో భాగంగా మాజీమంత్రి పట్టణంలోని బస్టాండ్ లో నూతన బస్సుల్ని ప్రారంభించిన అనంతరం మహిళల జయజయ ధ్వానాల మధ్య ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యానికి శ్రీకారం చుట్టారు. అనంతరం బస్టాండ్ నుంచి కళామందిర్ కూడలి వరకు బస్సులో ప్రయాణించిన ప్రత్తిపాటి మహిళలతో మాట్లాడి పథకంపై వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. స్త్రీ శక్తి పథకం అమలుతో కువిమర్శలు చేసే వైసీపీనేతల నోళ్లు శాశ్వతంగా మూతపడతాయి ముఖ్యమంత్రి చంద్రబాబు సంధిస్తున్న ప్రజాసంక్షేమ అస్త్రాలతో రాష్ట్రంలోని కొందరు రాజకీయ నిరుద్యోగులకు కంటిమీద కునుకు లేకుండా పోయిందని ప్రత్తిపాటి చెప్పారు. మొన్నటికి మొన్న తల్లికి వందనం అమలుతో వైసీపీనేతలు ప్రజలమధ్య తిరగలేక తలలు వేలాడేశారన్న ప్రత్తిపాటి.. నేడు అమల్లోకి వచ్చిన స్త్రీశక్తి పథకంతో ప్రభుత్వంపై కువిమర్శలు చేసే వారి నోళ్లు శాశ్వతంగా మూతపడతాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇప్పటికే కొన్నివర్గాలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నారని, మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లతో పాటు, తాజాగా ఉచిత బస్సు ప్రయాణం అందుబాటులోకి తీసుకొచ్చారన్నారు. స్త్రీశక్తి పథకం అమలుతో ప్రభుత్వంపై ఏడాదికి రూ.1970 కోట్లవరకు భారం పడుతుందని ప్రత్తిపాటి చెప్పారు. పథకం అమలుతో రాష్ట్రంలోని మహిళలందరూ ఇది మా ప్రభుత్వం.. మంచి ప్రభుత్వమని సంతోషించడం చూశాక, ముఖ్యమంత్రి ఎందుకు మహిళల సంక్షేమానికి అధికప్రాధాన్యత ఇస్తారో అర్థమైందన్నారు. మహిళల సంతోషం..సంక్షేమం.. ఆర్థిక స్వావలంబన కోసం చంద్రబాబు ఎన్ని పథకాలైనా అమలు చేస్తారన్న ప్రత్తిపాటి.. ఆడబిడ్డలు కూటమిప్రభుత్వాన్ని కంటికి రెప్పలా కాపాడుకోవాలని, ఉచిత బస్సు ప్రయాణాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

**జగన్ రాష్ట్ర రవాణా వ్యవస్థల్ని గాలికి వదిలేశారు**

జగన్ తన హాయాంలో రాష్ట్ర రవాణా వ్యవస్థల్నిపూర్తిగా గాలికి వదిలేశారని, దానివల్ల వందలాది బస్సులు మూలన పడ్డాయన్నారు. దానికి తోడు రోడ్లు వేయపోవడంతో బస్సులు బాగా దెబ్బతిన్నాయని, డ్రైవర్లు కూడా అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడ్డారని ప్రత్తిపాటి చెప్పారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చిన వెంటనే రోడ్ల నిర్మాణంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి నెలల వ్యవధిలోనే రాష్ట్రంలోని రోడ్ల రూపురేఖలు పూర్తిగా మార్చేశారని ప్రత్తిపాటి స్పష్టంచేశారు.

# 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు పలు గవర్నమెంట్ కార్యాలయాలలో ఘనంగా జరిగాయి

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు






**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి ఆగస్టు 15**

నరసరావుపేట నియోజకవర్గంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు వివిధ కార్యక్రమాల్లో ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం, ఎమ్మార్వో కార్యాలయం, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కార్యాలయం, పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం, తిలక్ స్కూలు, మున్సిపాలిటీ బాయ్స్ స్కూలు, మున్సిపాలిటీ ప్రభుత్వ గర్ల్స్ స్కూలు, మున్సిపల్ కార్యాలయం, మరియు మండల పరిషత్ డెవలప్‌మెంట్ కార్యాలయంలో జెండా వందన కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు మాట్లాడుతూ, స్వాతంత్ర్య దినోత్సవం మన దేశ చరిత్రలో ఒక గొప్ప మైలురాయి. 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం సాధించిన, మన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవడానికి, దేశాభివృద్ధి కోసం కృషి చేయాలని సంకల్పించే సమయం అని అన్నారు. నరసరావుపేట నియోజకవర్గంలో అభివృద్ధి, సామాజిక న్యాయం, మరియు ప్రజల సంక్షేమం కోసం మన ప్రభుత్వం అవిశ్రాంతంగా పనిచేస్తోంది. మనం అందరం కలిసి రాష్ట్ర, దేశ



సంపదను పెంచే దిశగా పాటుపడాలి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అరవింద్ బాబు స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులర్పిస్తూ, వారి త్యాగాలు ఈ తరం యువతకు స్ఫూర్తిగా నిలవాలని కోరారు. మన దేశం ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక రంగాల్లో అభివృద్ధి సాధిస్తోంది. ఈ అభివృద్ధిలో ప్రతి పౌరుడి భాగస్వామ్యం ముఖ్యం. నరసరావుపేట నియోజకవర్గ ప్రజల సంక్షేమం కోసం మా ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోంది. విద్య, ఆరోగ్యం, మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నాం, అని ఆయన ఉద్ఘాటించారు. జెండా వందన కార్యక్రమాల్లో భాగంగా, విద్యార్థులు, స్థానిక నాయకులు, మరియు ప్రభుత్వ అధికారులు పాల్గొని జాతీయ గీతాన్ని గౌరవంగా ఆలపించారు. స్కూలు విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు, దేశభక్తి గీతాలతో వేడుకలకు మరింత ఉత్సాహాన్ని జోడించారు. కూటమి నాయకులు, కార్యకర్తలు ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయకత్వంలో నియోజకవర్గ అభివృద్ధికి తమ నిబద్ధతను పునరుద్ఘాటించారు. ఈ వేడుకలు దేశభక్తి, ఐక్యత, మరియు అభివృద్ధి సందేశాన్ని ప్రజల్లో మరింత బలపరిచాయి. నరసరావుపేట పట్టణం స్వాతంత్ర్య దినోత్సవ ఉత్సాహంతో ఉప్పొంగింది. అనంతరం విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందజేశారు ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు, విద్యార్థులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

### రజక వాచ్మెన్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా

## 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు రాచకొండ లక్ష్మయ్య

**పెన్ పవర్, గుంటూరు, ఆగస్టు 15**

ఈరోజు రజక వాచ్మెన్ సంఘం వారి ఆధ్వర్యంలో ఈరోజు సాయిబాబా రోడ్డు లోని ముఖ్య అతిథులు హైకోర్టు లాయర్ తుమ్మలపూడి శ్రీధర్ రేషన్ డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వంగపాటి అంజయ్య 45వ డివిజన్ సెక్రెటరీ సాయి కృష్ణ తెలుగుదేశం పార్టీ జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి రాచకొండ లక్ష్మయ్య పాల్గొని ఈరోజు79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలో భాగంగా మువ్వన్నెల జాతీయ జండాను ను ఎగుర వేశారు, వందనాలు మాతరం గీతాలాపన తో కార్యక్రమన్ని ప్రారంభించారు, జాతీయ జెండాను ఎగురవేశారు అనంతరం జాతీయ గీతం జనగణమన నీ ఆలపించారు ఈ సందర్భంగా హైకోర్టు లాయర్ తుమ్మలపూడిశ్రీధర్ మాట్లాడుతూ అనేక జాతులు, మతాలు, భాషలు, సంస్కృతులకు నెలవు ఐన మన భారత దేశంలో భిన్నత్వంలో ఏకత్వం అని, 200 ఏళ్ల బ్రిటిష్ పరిపాలన తర్వాత భారత దేశం అభివృద్ధి కి పీ.వీ. నరసింహారావు పునాది వేశారు హైకోర్టు లాయర్ శ్రీధర్ అన్నారు, రేషన్ డీలర్ల అసోసియేషన్ అధ్యక్షులు వంగపాటి అంజయ్య మాట్లాడుతూ కానీ పునాది వేసిన దేశ నిర్మాణాన్ని మాత్రం ప్రధాని నరేంద్ర మోడి పూర్తి చేస్తున్నారు అని, బ్రిటిష్ పాలన తర్వాత దోపిడీకి గురైన పేద దేశంగా ఉన్న దేశం ఈ రోజు ప్రపంచంలో 4 వ అతి పెద్ద ఆర్థిక దేశంగా ఎదగడం శుభ పరిణామం అని అంజయ్య అన్నారు తెలుగుదేశం పార్టీ జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి లక్ష్మయ్య





మాట్లాడుతూ త్వరలో 3 వ స్థానానికి వస్తాం లక్ష్మయ్య అన్నారు, మన రాష్టంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పాలనలో 10 లక్షల కోట్లతో పెట్టుబడులకు ఒప్పందం చేసుకోవడం మూలాన అన్ని జిల్లాలో అనేక కంపెనీలు వచ్చింది వేల సంఖ్యలో ఉద్యోగ అవకాశాలు యువత కు భవిష్యత్తు లో రాబోతున్నాయి అని, అలాగే విద్య మంత్రి లోకేష్ చొరవ తో మెగా డి. ఎస్. సి ద్వారా పోస్టుల భర్తీ కానీ ఇతర కంపెనీలు త్వరలో విశాఖ కేంద్రంగా పనులు మొదలు పెట్టబోతున్నాయి లక్ష్మయ్య అన్నారు, అలాగే కడప జిల్లా పులివెందుల లో ఐతే దాదాపు 30 సంవత్సరాలలో జరగని విధంగా ప్రజలు స్వతంత్రంగా ఓటు వేశారు పులివెందుల ప్రజలకు నిజమైన స్వాతంత్రం వచ్చిందిదని లక్ష్మయ్య అన్నారు, ఈ రాష్ట్రం సుబిక్షం గా ఉండాలి అనే దృడమైన నిశ్చయం తో కూటమి ప్రభుత్వం పని చేస్తుంది లక్ష్మయ్య అన్నారు, ఈ సందర్భంగా మిఠాయిలు, చోక్లేట్లు పంచి, ఈ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలియచేసారు. స్వాతంత్రం దినోత్సవ పాల్గొన్నవారు 45వ డివిజన్ సెక్రెటరీ శివ సాయి కృష్ణ అపార్ట్మెంట్ వాచ్మెన్ సంఘం అధ్యక్షులు మందూరి వెంకట నరసయ్య ఉపాధ్యక్షులు వేయంపాటి సీతయ్య సెక్రటరీ అద్దంకి సాంబశివరావు కార్యవర్గ సభ్యులు పేరుపాలెం రాంబాబు సత్తెనపల్లి శీను సుబ్రహ్మణ్యం కైలాసం అంకమ్మరావు సాయిబాబు లంకా శీను ప్రభాకర్ పలువురు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య ఫలాలు అందరికీ అందాలి

### జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి



**పెన్ పవర్, గుంటూరు, ఆగస్టు 15**

ఎంతోమంది ప్రాణత్యాగంతోనే భారతదేశానికి స్వతంత్ర్యం లభించిందని జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. స్వాతంత్ర్య ఫలాలు క్షేత్రస్థాయిలో అందరికీ అందాలని అయన అన్నారు. 79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా శ్రీనివాసరావుతోటలో ప్రముఖ ముస్లిం పెద్దలు హిమాయత్ తో కలిసి అయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సరోజినీ, ధరణి , నాజర్ వలి , చెన్నా పోతురాజు , మెహబుబ్ బాషా , రాధాకృష్ణ , సుబ్బారావు , బద్రి , బాలకృష్ణ, చింతకాయల సాయి , చాంద్ , మస్తాన్ వలి , స్వామి ,కోలా మల్లి ,శేషు , కే. ప్రసాద్ , హఫీజ్ , రాఘవులు , బియ్యం శ్రీను , టైలర్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## గౌరవ డాక్టరేట్ అవార్డును మరియు భారత సేవా రత్న నేషనల్ అవార్డు ను అందుకున్న"నంబూరు"





**భట్టిప్రోలు, పెన్ పవర్ ఆగస్టు,15**

భట్టిప్రోలు మండలం వెల్లటూరు గ్రామానికి చెందిన విశ్రాంత ఉద్యోగి నంబూరు నాగభూషణరావు గురువారం పలు అవార్డులను అందుకున్నారు. హైదరాబాద్ కళాభారతి లో నీతి ఆయోగ్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారిచే నిర్ధారించబడిన,మనం ఫౌండేషన్ వారు 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకు ని కల్చరల్ ప్రోగ్రామ్స్ జి అవార్డు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో నాగభూషణరావు వివిధ రంగాలలో చేసిన సేవలను గుర్తించి ఈ సంస్థ వారు ఆయనకు "భారత సేవారత్న"నేషనల్ అవార్డు 2025, మరియు గౌరవ "డాక్టరేట్"అవార్డు 2025 అందించారు. ఈయన గత మూడు దశాబ్దాలుగా విద్యాభివృద్ధి కొరకు మరియు వివిధ సేవా రంగాలకు ఆధ్యాత్మిక కార్యక్రమాలకు మరియు గ్రామస్థాయి నుండి మహాసభ వరకు ఆర్యవైశ్య సంఘంలో ఉన్న పలు పదవులు నిర్వహించి అందరి మన్ననలను పొంది ఉన్నారు. వాసవి క్లబ్ ను వెల్లటూరు గ్రామంలో స్థాపించి ఇంటర్నేషనల్ స్థాయిలో పదవులను అలంకరించి అన్నిట ఎన్నో అవార్డును సాధించి ఉన్నారు. నంబూరు నాగభూషణరావు అవార్డులో అందుకున్న నేపథ్యంలో మండల పరిధిలో తదితర గ్రామాల లోనున్న ఆయన మిత్ర బృందం శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

## జాతీయ జెండాను ఆవిష్కరించిన పౌర సరఫరాలు శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్









**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి ఆగస్టు 15:**

శుక్రవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ పరేడ్ గ్రౌండ్స్ వేదికగా జిల్లాలో 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఈ కార్యక్రమనికి ముఖ్యతిదిగా విచ్చేసిన రాష్ట్ర పౌరసరఫరాలు, ఆహారం మరియు వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జెండా వందనంతో స్వతంత్ర దినోత్సవ వేడుకలను ప్రారంభించారు. పోలీసు, ఎన్సీసీ దళాల గౌరవ వందనం స్వీకరించిన పిదప జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు, ఎస్పీ శ్రీనివాస రావులతో కలిసి ఆహ్వానితులకు అభివాదం తెలుపుతూ ప్రత్యేక వాహనంలో పరేడ్ గ్రౌండ్స్ కలయ తిరిగారు. పరేడ్ గ్రౌండ్స్ పరిశీలన తర్వాత వేదిక మీద నుంచి జిల్లా ప్రగతి నివేదికను చదివి వినిపించారు. జిల్లా నుంచి స్వతంత్ర పోరాటంలో పాల్గొన్న పుల్లరి హనుమంతును స్మరించుకుని, రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ లకు కృతజ్ఞతలు తెలుపుతూ మంత్రి తన ప్రసంగాన్ని ప్రారంభించారు. శాఖల వారీగా అభివృద్ధి – సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. వేడుకలకు హాజరైన వారందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ ప్రసంగాన్ని ముగించారు. అనంతరం ప్రత్యేకంగా ఆహ్వానించిన స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబ సభ్యులను ఆత్మీయంగా పలకరించి సన్మానించారు. వ్యవసాయ అనుబంధ శాఖలు, డ్వామా, ఏపీఎస్ ఆర్టీసీ, గ్రామీణాభివృద్ధి శాఖ, విద్యా శాఖ, పంచాయతీ రాజ్ శాఖ, పౌర సరఫరాల శాఖ, మహిళాభివృద్ధి %ఇ% శిశు సంక్షేమం, గృహ నిర్మాణ సంస్థ, వైద్య %ఇ% ఆరోగ్యం, సాంఘిక సంక్షేమం, అటవీ శాఖల శకటాల ప్రదర్శనను ఆసక్తిగా తిలకించారు. దేశభక్తి గీతాలకు పాఠశాలల విద్యార్థుల సాంస్కృతిక నృత్య ప్రదర్శనను వీక్షించారు. అనంతరం ఉత్తమ సాంస్కృతిక ప్రదర్శనలు, ఉత్తమ శకటాలు, ఉత్తమ స్టాళ్లు, విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. 61 మంది జిల్లా స్థాయి అధికారులు,111 మంది రెవెన్యూ అధికారులు, 47 మంది పోలీస్, 6 మున్సిపల్ అధికారులు, 357 మంది ఉద్యోగులు, ఎన్జీవోస్ 16 మొత్తం 598 మంది మంత్రి, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు పొందారు. వంద రోజుల ప్రణాళికతో జిల్లాను అభివృద్ధి బాట పట్టించామని, జిల్లాను ప్రగతి పథంలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్ మరియు జాయింట్ కలెక్టర్, జిల్లా ఎస్పీ, మరియు జిల్లా అధికారులకు రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. చివరిగా వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించి తిరిగి జాతీయ గీతంతో వేడుకలకు ముగింపు పలికారు. ఈ వేడుకలలో నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు, డి.సి.సి.బి చైర్మన్ మక్కెన మల్లి కార్జున రావు, జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, డీఆర్వో మురళి, జిల్లా స్థాయి అధికారులు, ఇతర ప్రజా ప్రతినిధులు, పాత్రికేయులు, పెద్ద ఎత్తున విద్యార్థులు మరియు సాధారణ ప్రజానీకం పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికులకు నూతన వస్త్రాలు





**భట్టిప్రోలు, పెన్ పవర్ ఆగస్టు, 15**

మండల కేంద్రమైన భట్టిప్రోలు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద భారతదేశం79వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం గ్రామ సర్పంచ్ ధారా రవి కిరణ్మైచెన్నయ్య జాతీయ జెండాను ఎగురవేసి వందన కార్యక్రమం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ బూర్లె రామ ప్రసాద్,పాలకవర్గ సభ్యులు,సచివాలయ సిబ్బంది,పారిశుధ్య కార్మికులు,స్కూలు పిల్లలు మరియు గ్రామ ప్రజలుపాల్గొన్నారు. స్వతంత్ర దినోత్సవం పురస్కరించుకొని పారిశుధ్య మహిళా కార్మికులకు వారు చేసిన సేవలను గుర్తించి గ్రామ సర్పంచ్ ధారా రవి కిరణ్మై చెన్నయ్య చీరలను బహుకరించారు.ఈ కార్యక్రమంలో కార్యాలయ సెక్రటరీ నాయక్,పలువురు పంచాయతీ సభ్యులు పాల్గొన్నారు.

## గన్నవరంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





**గన్నవరం, పెన్ పవర్, ఆగస్ట్ 15:**

గన్నవరం ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గన్నవరం పొలీస్ స్టేషన్ ఆవరణలో సిఐ శివ ప్రసాద్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఎసై లు,సిబ్బంది, పాల్గొన్నారు. సిఐ శివప్రసాద్ చేతుల మీదుగా చిన్నారులకు మిఠాయిలు పంచారు. గన్నవరం గ్రామ పంచాయితీ కార్యాలయం ఆవరణలో సర్పంచ్ నిడమర్తి సౌజన్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.అనంతరం సర్పంచ్ సౌజన్య, కార్యదర్శి ఎస్.చెన్న కేశవరావు చేతులు మీదుగా పంచాయతీ లో పని చేస్తున్న కార్మికులకు యూని ఫారం ను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు,పంచాయతీ సిబ్బంది, కార్మికులు, మహిళలు, విద్యార్థులు, పాల్గొన్నారు. కేసరపల్లి గ్రామ పంచాయితీ కార్యాలయం ఆవరణలో సర్పంచ్ చేబ్రోలు లక్ష్మీ మౌనిక జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు, గ్రామ పెద్దలు, పంచాయతీ సిబ్బంది, కార్మికులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## వేద స్కూల్లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఆగస్టు 15**

చిలకలూరిపేట: పట్టణంలోని వేద పాఠశాల నందు 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలు 'వందేమాతరం' గీతంతో ప్రారంభమయ్యాయి. పాఠశాల ప్రిన్సిపల్ డేనియల్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులు ఆయనకు గౌరవ వందనం సమర్పించారు.ఈ సందర్భంగా పాఠశాల ఎన్సిసి విద్యార్థులు చేసిన కవాతులు, విన్యాసాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అలాగే, విద్యార్థులు జాతీయ నాయకుల వేషధారణలో చేసిన ఉపన్యాసాలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ శ్రీ గిరి పెర్సీస్వరూప్ మాట్లాడుతూ, నేటి స్వాతంత్ర్యం ఎంతోమంది వీరుల త్యాగఫలం అని, వారి ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవడం మనందరి కర్తవ్యం అని అన్నారు. అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ సత్య దీప్తి స్వాతంత్ర్య దినోత్సవ గొప్పతనాన్ని వివరిస్తూ, దేశం కోసం తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన వీరులను మనం ఎప్పటికీ మరువకూడదని, వారి జీవితాలు మనకు ఆదర్శం కావాలని తెలిపారు.ఆపరేషన్స్ హెడ్ జోసెఫ్ మాట్లాడుతూ, విద్యార్థులు తమ ప్రతిభాపాటవాలను ప్రదర్శించడం ద్వారా దేశం అభివృద్ధి పథంలో పయనిస్తుందని, తద్వారా స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలు నెరవేరుతాయని పేర్కొన్నారు. ప్రిన్సిపల్ డేనియల్ తమ ప్రసంగంలో, మహాత్మా గాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్ వంటి ఎందరో నాయకుల కృషి ఫలితమే మన స్వాతంత్ర్యం అని గుర్తు చేశారు. వారి ఆశయాలకు అనుగుణంగా దేశ గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత నేటి విద్యార్థులదేనని, 'సత్యమేవ జయతే' అనే వేదోక్తిని ఆచరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం 'జనగణమన' గీతంతో ముగిసింది. అనంతరం విద్యార్థులందరికీ మిఠాయిలు పంచిపెట్టారు. ఈ వేడుకల్లో ప్రిన్సిపల్ డేనియల్, ఆపరేషన్స్ హెడ్ జోసెఫ్, వైస్ ప్రిన్సిపాల్ శ్రీ లక్ష్మీ, ఎన్సీసీ కేర్‌టేకర్ పార్థసారథి, వ్యాయామ ఉపాధ్యాయులు మనోహర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఎస్సై

**వేటపాలెం ,పెన్ పవర్ ,ఆగస్టు 15**

ఎందరో అమరవీరుల త్యాగాల ఫలితంగానే స్వాతంత్ర్యం వచ్చిందని వేటపాలెం ఎస్సై జనార్ధన్ తెలిపారు. వేటపాలెం పోలీస్ స్టేషన్ లో శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గాంధీ చిత్రపటానికి ఎస్సై జనార్ధన్ పూలమాల వేసి నివాళులర్పించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





## గుంటూరు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు-ఎస్పీ సతీష్ కుమార్





**పెన్ పవర్, గుంటూరు, ఆగస్టు.15**

79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని, గుంటూరు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ సతీష్ కుమార్, జాతీయ జెండాను ఎగురవేసి, ఇతర పోలీస్ అధికారులు, పోలీస్ సిబ్బందితో కలసి గౌరవ వందనం చేశారు. ఎస్పీ పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి, స్వయంగా మిఠాయిలు పంచిపెట్టారు. ఎస్పీ సందేశం. భిన్నత్వంలో ఏకత్వం.ఉట్టి పడే విధంగా కుల, మత, వర్గ, ఆర్థిక భేదాలు అన్నింటినీ పక్కన పెట్టి దేశమంతా జరుపుకునే ఏకైక వేడుక స్వాతంత్ర్య దినోత్సవం అని ఆయన తెలిపారు. మన స్వేచ్ఛ, సమానత్వాల కోసం పూర్వీకులు చేసిన త్యాగాలు, యుద్ధాలు, తిరుగుబాట్లు ఫలితంగా ఈ రోజు మనం స్వతంత్ర భారతదేశ పౌరులమయ్యామని గుర్తు చేశారు. వారి వారసత్వాన్ని కాపాడుతూ, ప్రతి ఒక్కరూ స్నేహపూర్వకంగా, సోదరభావంతో, అందరికీ అనుకూల వాతావరణం కల్పించాలనే పిలుపునిచ్చారు. స్వాతంత్ర్యం నా జన్మ హక్కు. అని లోకమాన్య బాల గంగాధర్ తిలక్ మాటలను స్మరించుకోవాలని మనలో దాగి ఉన్న బానిస భావాల సంకెళ్ళను తెంచుకుని విజయ తీరాల వైపు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కూడా కుటుంబ సమేతంగా జెండా వందనం చేసి, పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి ఎస్పీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్నవారు . ఎస్పీ సతీష్ కుమార్, అదనపు ఎస్పీ (ఏఆర్) ఏ . హనుమంతు, ఏవో అద్దంకి వెంకటేశ్వరరావు , ఏఆర్ డిఎస్పీ ఏడుకొండల రెడ్డి , ఎస్బి సీఐ అలహరి శ్రీనివాస్ , ఆర్ ఐ లు శ్రీహరి రెడ్డి, శివరామకృష్ణ, సురేష్ , ఇతర పోలీస్ కార్యాలయ అధికారులు, సిబ్బంది.

## అభివృద్ధి ,సంక్షేమం రెండు కళ్ళగా కూటమి ప్రభుత్వ పాలన -ఎమ్మెల్యే ఆనందబాబు





**వేమూరు(భట్టిప్రోలు) పెన్ పవర్ ఆగస్టు, 15**

సమాజంలో మహిళలకు ప్రత్యేక ప్రాధాన్యత కల్పించే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం మాత్రమేనని వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు తెలియజేశారు. శుక్రవారం సాయంత్రం వేమూరులో స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని ఆయన లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆనందబాబు మాట్లాడుతూ డ్వాక్రా గ్రూపుల సృష్టికర్త చంద్రబాబు నాయుడు అని గుర్తు చేశారు.అదేవిధంగా ఎన్నికల ముందు ఇచ్చిన హామీల వరకు సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా ఇప్పటికీ ఐదు పథకాలు అమలు చేయడం జరిగిందన్నారు.స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు రాష్ట్రవ్యాప్తంగా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం నేటి నుంచి అమల్లోకి వస్తుందన్నారు.రాష్ట్రం ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఇచ్చిన హామీ మేరకు ప్రతి పథకాన్ని అమలు చేస్తున్నామన్నారు.ఈ సందర్భంగా జెండా ఊపి ఉచిత బస్సు ను ప్రారంభించారు. అనంతరం బస్సులో వెల్లటూరు వరకు ప్రయాణం చేశారు. భట్టిప్రోలు మండలం వెల్లటూరు లో మోటూరు పుణ్య శ్రీనివాసరావు అధ్యక్షతన స్థానిక బస్టాండ్ సెంటర్లో జరిగిన బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ వేలకోట్ల రూపాయలు అప్పులు ఉన్నప్పటికీ 2047 విజన్తో చంద్రబాబు నాయుడు పరిపాలన ముందుకు సాగుతుందన్నారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అరాచక పాలన సాగిందని మహిళలపై అనేక దాడులు జరిగాయని ఆయన గుర్తు చేశారు.కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ గొట్టిపాటి పూర్ణకుమారి,పార్టీ నాయకులు జొన్నలగడ్డ విజయబాబు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా, నియోజకవర్గ పరిశీలకులు వంగా సామిరెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు గాజుల వెంకటసుబ్బయ్య, తమ్మా శివారెడ్డి,వాకా ఆనంద శేషుబాబు, మైనేని మురళీకృష్ణ, డాక్టర్ కనగాల మధుసూధన ప్రసాద్, భట్టిప్రోలు ఎంపీడీవో ఎస్ వెంకటరమణ, భట్టిప్రోలు మండల పరిధిలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు,అధిక సంఖ్యలో మహిళలు తదితరులున్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మహిళలకు తీవ్ర గాయాలు

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఆగస్టు 15:**

చిలకలూరిపేట : తిమ్మరాజుపాలెం వద్ద జాతీయ రహదారిపై శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మహిళలు తీవ్రంగా గాయపడ్డారు. చిలకలూరిపేట నుండి పర్చూరు వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సును, ఎదురుగా వస్తున్న లారీ ఢీకొట్టింది. ఈ ఘటనలో బస్సులో ప్రయాణిస్తున్న ఇద్దరు మహిళలకు గాయాలు కాగా, లారీ డ్రైవర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. ముగ్గురినీ చిలకలూరిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదం కారణంగా లారీ ముందు భాగం తీవ్రంగా దెబ్బతింది. ఇద్దరు మహిళలు, డ్రైవర్ మినహా బస్సులోని మిగతా ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు.



## ఉత్తమ ఆర్డీఓగా సబ్ డివిజన్ అధికారి గ్లోరియా



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల 14**

భారతదేశ 79 స్వాసంత్ర్య దినోత్సవం సందర్భంగా బాపట్ల ఆర్డీఓ కార్యాలయ ఆవరణలో ఆర్డీఓ గ్లోరియా ఆధ్వర్యంలో జాతీయ జెండా ఎగురవేసి వందనం చేశారు.అనంతరం బాపట్ల మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో లో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో పాల్గొని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్,జిల్లా కలెక్టర్ వెంకట మురళి,జిల్లా ఎస్పీ తుషార్ డూడి,బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు,చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య చేతుల మీదుగా ఉత్తమ ఆర్డీఓగా ప్రశంసా పత్రం అందజేశారు.

## మండల పరిధిలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**భట్టిప్రోలు, పెన్ పవర్ ఆగస్టు, 15:**

భట్టిప్రోలు మండల పరిధిలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం పలు ప్రాంతాల్లో ఘనంగా జరిగాయి.స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో వెంకటరాయణ అధ్యక్షతన జరిగింది ముందుగా బిఆర్ అంబేద్కర్,గాంధీ జీ చిత్ర పటాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు ల ర్పించారు.తరువాత ఎంపీపీ దావూరి.లలితామ ల్లేశ్వరరావు జెండా ఆవిష్కరణ చే శారు.ఎంపీపీ మాట్లాడుతూ ఈరోజు మనమంతా స్వేచ్ఛాగా జీవిస్తున్నామంటే ఎంతో మంది త్యాగ ధనుల విరోచిత పోరాటం వలన జరిగిం దని దారిలో అల్లూరి సీతారామరాజు,భగత్ సింగ్,ఘాన్సీలక్ష్మి బాఈ,గాంధీజీ ఎంతో ముంది త్యాగాలను వివరించారు.అలాగే సైనికుల విరోచి తమరణాల గురించా దేవరించారు. అనంతరం ఎన్సిసి విద్వర్దులతో జాతీయ గీతం ఆలపంచారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటరమణ,వైస్ యం పి పి పిచీయ్య శాస్త్రి యం పి టి సిలు పద్మావతి, వెంకటనారాయణ, యం ఈ ఓ దేవరాజ్,పి ఆర్ఎఈ రామసేతు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. అదేవిధంగా మండల రెవెన్యూ కార్యాలయం వద్ద తహసిల్దార్ ఎం శ్రీనివాసరావు, భట్టిప్రోలు పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐఎం శివయ్య,సబ్ రిజిస్టర్ కార్యాలయం వద్ద రిజిస్ట్రార్ లాబాన్, పలు ప్రభుత్వ కార్యాలయాల వద్ద, ప్రభుత్వ పాఠశాలలో ప్రైవేటు పాఠశాలల వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి విద్యార్థులకు మిఠాయిలను పంచిపెట్టారు

## రామవరప్పాడులో అన్న క్యాంటీన్ ఏర్పాటు చేస్తాం : యార్లగడ్డ



**గన్నవరం : పెన్ పవర్, ఆగస్ట్ 15**

నిరుపేద కార్మికుల ఆకలి తీర్చేందుకు రామవరప్పాడు గ్రామంలోనూ అన్న క్యాంటీన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించినట్లు ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. గన్నవరం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానం పక్కనే నూతనంగా ఏర్పాటు చేయనున్న అన్న క్యాంటీన్ భవన నిర్మాణానికి శుక్రవారం సాయంత్రం యార్లగడ్డ టిడిపి నాయకులతో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకట్రావ్ మాట్లాడుతూ గన్నవరం నియోజకవర్గంలోని గన్నవరం, రామవరప్పాడు రెండుచోట్ల అన్న క్యాంటీన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించగా తొలి విడతలో నియోజకవర్గ కేంద్రమైన గన్నవరంలో అన్న క్యాంటీన్ మంజూర అయిందని చెప్పారు. పేదల ఆకలి తీర్చేందుకు తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడిన తొలినాళ్లలో అన్న ఎన్టీ రామారావు కిలో బియ్యం రెండు రూపాయల పథకాన్ని ప్రవేశపెట్టగా ఆ పథకం వల్ల రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కోట్లాదిమంది పేద ప్రజలకు ప్రయోజనం కలిగిందన్నారు. పట్టణంలోని నిరుపేదలు, కూలీలు, కార్మికుల ఆకలి తీర్చేందుకు చంద్రబాబు నాయుడు అన్న క్యాంటీన్ లను ఏర్పాటు చేశారని ఇవి పేదలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలోనూ ఒక అన్నక్యాంటిన్ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిశ్చయించిందని వివరించారు. ఈ కాంటీన్ ను నిరుపేద కార్మికులు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు గోడపాటి తులసి మోహన్ సెక్రటరీ బోడపాటి రవి, జనసేన నియోజకవర్గం సమన్వయకర్త చలమలశెట్టి రమేష్ బాబు, చీమాట రవి వర్మ, టిడిపి నాయకులు ఆళ్ల గోపాలకృష్ణ, చిరుమామిళ్ల సూర్యం, దొంతు చిన్న, ఆరుమళ్ళ కృష్ణారెడ్డి,దయ్యాల రాజేశ్వరరావు, మూల్పూరి సాయి కళ్యాణి, మేడేపల్లి రమ, గన్నవరం పట్టణ టిడిపి అధ్యక్షులు జాస్తి శ్రీధర్, మద్దినేని వెంకటేశ్వరరావు , కొమ్మరాజు సుధీర్, కసారినేని రంగబాబు, పడమట రంగారావు, బస్సే నాగా ప్రసాద్, బస్సే సరిత, తీరివిధి నరేష్, అన్నే జ్యోతి, మహ్మద్ రఫీ, తంగిరాల శ్రీనివాసరావు, జస్థి తాతరావు, చాలాసాని సత్యనారాయణ,నాదెండ్ల మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశంసాపత్రం అందుకున్న ఎస్సై

**వేటపాలెం, పెన్ పవర్, ఆగస్టు 15**

వేటపాలెం మండలం వేటపాలెం పోలీస్ స్టేషన్ ఎస్సై జనార్ధన్ కి ఉత్తమ ఎస్సైగా ప్రశంసాపత్రం లభించింది. మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎస్పీ తుషార్ డూడి ఆయనకు ఈ పురస్కారాన్ని అందించారు. క్రైమ్ కేసుల ఛేదన, శాంతిభద్రతల పరిరక్షణలో ఆయన చూపిన ప్రతిభకు ఈ అవార్డు లభించిందని మంత్రి కొనియాడారు. ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు.



# చిలకలూరిపేటలో ముగ్గురు అధికారులకు ఉత్తమ సేవా పురస్కారాలు







**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఆగస్టు 15:**

79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా పల్నాడు జిల్లా కలెక్టరేట్ ఆవరణలో జరిగిన రాష్ట్ర స్థాయి పురస్కార ప్రదాన కార్యక్రమంలో చిలకలూరిపేటకు చెందిన ముగ్గురు అధికారులు 'ఉత్తమ సేవా ప్రశంసా పత్రాలు' అందుకున్నారు. మండల తహసిల్దార్ షేక్ మహమ్మద్ హుస్సేన్ : మండల పరిపాలనలో చూపిన నిబద్ధత, సేవాభావానికి గుర్తింపుగా రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, అధికారులు ఆయనకు అభినందనలు తెలిపారు. మున్సిపల్ రెవెన్యూ అధికారి పీ. సుబ్బారావు : 2024-25 ఆర్థిక సంవత్సరంలో పన్నుల వసూళ్లలో చూపిన కృషి, మున్సిపాలిటీ ఆర్థికాభివృద్ధికి అందించిన సేవలకు గాను రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు చేతుల మీదుగా పురస్కారం అందుకున్నారు. మున్సిపల్ ప్రముఖులు, ఉద్యోగులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ కంప్యూటర్ ఆపరేటర్ షేక్ నూర్ : ఓటర్ల జాబితా తయారీ, కోర్టు కేసుల వివరాల సమర్పణలో విశేష ప్రతిభ కనబరిచినందుకు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు చేతుల మీదుగా పురస్కారం అందుకున్నారు. మున్సిపల్ అధికారులు, సిబ్బంది ఆయనకు అభినందనలు తెలిపారు.

# మహిళలు అచ్చ్యంతంగా ఎదగాలి

## అవనిగడ్డ ఆర్టీసీ డిపోలో మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ పథకం ప్రారంభించిన ఎమ్మెల్యే బుద్ధప్రసాద్



**పెన్ పవర్ రిపోర్టర్ ఆగస్టు 15**

అవనిగడ్డ స్త్రీ శక్తి పథకాన్ని మహిళలు తమ ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా శక్తివంతులు కావాలని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ పిలుపునిచ్చారు. శుక్రవారం సాయంత్రం అవనిగడ్డ ఆర్టీసీ డిపోలో రాష్ట్ర ప్రభుత్వ నూతన పథకం స్త్రీ శక్తి పథకాన్ని ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ముఖ్య అతిధిగా విచ్చేసి పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం తొలి ఏడాదిలోనే అనేక హామీలు అమలులోకి తీసుకొని వచ్చినట్లు తెలిపారు. రాష్ట్రంలో 64 లక్షల మంది లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పథకం కింద ఇచ్చిన హామీ ప్రకారం పింఛన్ మొదటి నెల నుంచే అందిస్తున్నట్లు తెలిపారు. తల్లికి వందనం పథకం ద్వారా రూ.10 వేల కోట్లు లబ్ది చేకూర్చినట్లు తెలిపారు. ఏడాదికి మూడు ఉచిత వంట గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నట్లు తెలిపారు. మెగా డీఎస్సీతో యువతకు ఇచ్చిన మాటను ప్రభుత్వం నిలబెట్టుకుందన్నారు. మరో ఇరవై లక్షల ఉద్యోగాల కల్పనకు పరిశ్రమల స్థాపనకు కృషి చేస్తున్నారని తెలిపారు. తాజాగా కూటమి ప్రభుత్వం అమలులోకి తెచ్చిన స్త్రీ శక్తి మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం పథకం ద్వారా ప్రైవేట్ ఉద్యోగాలు చేసే మహిళలు, చిరు వ్యాపారాలు చేసే మహిళలు, విద్యార్థినులు తమ ఖర్చులు తగ్గించుకునే అవకాశం ఉందన్నారు. గృహిణులు ముఖ్యంగా డ్వాక్రా మహిళలు తమ చిరు వ్యాపారాలు విస్తరణకు, నూతన జీవన ఉపాధి వ్యాపార మార్గాలు పెంచుకునేందుకు ఈ పథకం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ ఉచిత బస్సు ప్రయాణ పథకం ప్రారంభం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ఉచిత ప్రయాణ బస్సులను ప్రారంభించి ఎమ్మెల్యే బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం టికెట్లు అందచేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి పెనుమూడి సాయిబాబు, నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, తెలుగు మహిళ జిల్లా అధ్యక్షురాలు తలశిల స్వర్ణలత, ప్రాజెక్టు కమిటీ చైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్లు కొల్లూరి వెంకటేశ్వరరావు, తోట కనకదుర్గ, ఎంపీపీ తుంగల సుమతి, సర్పంచ్ గొరుముచ్చు ఉమా, డిపో మేనేజర్ కే హనుమంతరావు, ఏడీఎం శ్రీలక్ష్మి, టీడీపీ మోపిదేవి మండల అధ్యక్షులు నడకుదుటి జనార్ధనరావు, జనసేన పార్టీ మండల అధ్యక్షులు మర్రె గంగయ్య, పూషడపు రత్నగోపాల్, డీసీ చైర్మన్ బండ్రెడ్డి నాగ మల్లికార్జునరావు, డీసీ వైస్ చైర్మన్ బచ్చు రఘునాథ్ ప్రసాద్, మాజీ ఎంపీపీలు బండే కనకదుర్గ, మోర్ల జయలక్ష్మి, జనసేన జిల్లా కార్యదర్శి కొండవీటి సునీత, ఆసుపత్రి డైరెక్టర్ బచ్చు కృష్ణకుమారి, కూటమి నాయకులు బచ్చు వెంకట్ నాథ్ ప్రసాద్, పర్చూరి దుర్గాప్రసాద్, చెన్నగిరి సత్యనారాయణ, సిద్ధినేని అశోక్ నాయుడు, బండ్రెడ్డి హరి, కమతం నరేష్, గుగ్గిలం శ్యాంకుమార్, బాదర్ల లోలాక్షునాయుడు, యర్రంశెట్టి దామోదర్, యలవర్తి రాజ నాగ మునేశ్వరరావు, మేడికొండ విజయ్, కాగిత రామారావు, జరుగు పోతురాజు, జరుగు ఆదినారాయణ, కూటమి నాయకులు, ఆర్టీసీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**పెన్ పవర్, ఆగస్టు 15,సంతమాగులూరు**

మండలంలోని అన్ని గ్రామాల్లో పంద్రాగస్టు వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కార్యాలయం ఆవరణంలో ఎంపీపీ ఎనుబర్ల యల్లమంద జెండా ఎగరవేశారు. తహశీల్దార్ కె.రవిబాబు, డిప్యూటీ ఎంపీడీవో శివరామకృప్రసాద్, ఎంఈఓ వేమవరపు కోటేశ్వరరావు పాల్గొన్నారు. ఏల్చూరులో సర్పంచ్ మందా సూరిబాబు, పాతమాగులూరులో సర్పంచ్ జిర్రా విజయబాబు, పుట్టావారిపాలెంలో మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు సన్నెబోయిన గురుయాదవ్, తంగేడుమల్లిలో సర్పంచ్ మర్లపాటి రంగనాథబాబు, గురిజేపల్లిలో సర్పంచ్ దమ్ము వెంకటరమణ, శ్రీను, కామేపల్లిలో సర్పంచ్ గుండపనేని సురేష్, అడవిపాలెంలో దిండు హనుమంతరావు జాతీయ జెండా ఎగరవేశారు. ఏల్చూరు బస్టాండ్ సెంటర్లో సామాజిక కర్త షేక్.షఫీ(వీఆర్యే) ఆధ్వర్యంలో జెండా ఎగరవేసి, పొట్టిశ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.



**ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లోనూ జాతీయ జెండా ఆవిష్కరణ**

79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సంతమాగులూరు మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కాలేజీలలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. బాలాజీ (కొండారెడ్డి), మన బాలభారతి(అంజిరెడ్డి), ఇండస్ వ్యాలీ పబ్లిక్(శివారెడ్డి), నవచైతన్య(ప్రసాద్), కేరళ స్కూళ్లల్లో పంద్రాగస్టు సంబరాలు జరుపుకున్నారు. విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోధులు వేషధారణలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

**ఏల్చూరులో పొట్టిశ్రీరాములు విగ్రహం ఆవిష్కరణ..**

ఏల్చూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో అమరజీవి పొట్టిశ్రీరాములు విగ్రహాన్ని శుక్రవారం ఆవిష్కరించారు. హెచ్ఎం మాధవి పుష్యమి అధ్యక్షతన సభ నిర్వహించారు. దాత కొలిశెట్టి మస్తాన్ రావు, లక్ష్మీ కాంతమ్మ దంపతులు చేతులు మీదుగా విగ్రహం ప్రారంభించారు. ఈసందర్భంగా స్కూలు టీచర్లు, గ్రామస్థులు ఆధ్వర్యంలో దాతలను ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ సూరిబాబు, నాయకులు దుద్దేల చిన్న గాలెయ్య, దేశింగరాజు, వెంకటేశ్వర్లు, హరిబాబు, నరసింహారెడ్డి, వెంకటరెడ్డి, తుమ్మలపెంట పెద్దశెట్టి, రామారావు, టీచర్లు ముస్తఫా, పేరయ్య పాల్గొన్నారు.

## గతంలో పదవి ఇచ్చినప్పుడు దేవత ఇప్పుడు మాత్రం దయ్యమా: ఎస్సీ సెల్ నాయకులు కొచ్చర్ల కిషోర్

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఆగస్టు 15**

చిలకలూరిపేట : ఎస్సీ సెల్ నాయకుడు కొచ్చర్ల కిషోర్ మాట్లాడుతూ, స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి ఎస్సీలకు మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవి ఇచ్చిన ఘనత ఒక విడుదల రజిని దే ఈ రోజున నియోజకవర్గంలో ఒక ఎస్సీకి మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవిని కల్పించి, సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నారని విడుదల రజిని అని అయితే, గతంలో పదవి ఇచ్చినందుకు దేవత, దేవత అని పొగిడిన వారు ఇప్పుడు దెయ్యం అని అంటున్నారని, వారి మాటలకు కారణాలు చెప్పడం లేదని కొచ్చర్ల కిషోర్ విమర్శించారు. టీడిపి నాయకులు ఏ విధంగా విమర్శలు చేశారో, అదే విధంగా ఇప్పుడు మాటలు మాట్లాడుతున్నారని, కానీ వ్యక్తిగతంగా ఎస్సీలకు ఏం ద్రోహం జరిగిందో చెప్పడం లేదని అన్నారు. జగనన్న కావాలి, రజిని వద్దు అని నినాదాలు ఇచ్చుకుంటూ మీటింగ్‌లు పెట్టుకుంటున్నారని, కానీ ఏం జరిగినా ఇక్కడ విడుదల రజినీను గెలిచి తీరుతారని, ఆమె నాయకత్వంలో ఎస్సీలందరూ ఉన్నారని స్పష్టం చేశారు. అంతేకాకుండా, అప్పట్లో ఎస్సీలందరూ కలిసి అడగడంతో విడుదల రజిని 30 లక్షలు, 40 లక్షలు ఖరీదు చేసే అంబేద్కర్ బొమ్మను ఆమె సొంత



డబ్బులతో గట్టిచ్చి ఇచ్చారని, రేపు మరల వైయస్సార్ ప్రభుత్వం వచ్చాక అంబేద్కర్ భవనం కూడా ఆమె చేత చేయించుకుంటామని చెప్పారు. ఎస్సీలు తమ వైపు ఉన్నారని, విడుదల రజిని దగ్గర ఎవరూ లేరని చెప్పవద్దని, అందరూ ఎస్సీలేనని, ఎప్పుడు ఆమెతోనే ఉంటామని, వారికి కావలసినవి ఆమె దగ్గర కూర్చొని వేరే మధ్యవర్తులు లేకుండా పనిచేయించుకుంటామని తెలిపారు.

## దివ్యాంగులకు ట్రై సైకిళ్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**చీరాల,పెన్ పవర్,ఆగస్టు 15**

చీరాల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు 31 మంది విభిన్న ప్రతిభావంతులకి ఎలక్ట్రికల్ ట్రై సైకిల్, 20 మందికి చెవిటి మిషన్లు పంపిణీ చేసిన చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య మరియు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలుగుదేశం పార్టీ బాపట్ల అధ్యక్షులు బుడా చైర్మన్ సలగల రాజశేఖర్ చీరాల తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్రనాథ్ ఆప్కో చైర్మన్ సజ్జ హేమలత . ఈ సందర్భంగా ఆర్గనైజ్ చేసిన విభిన్న ప్రతిభావంతులు అధ్యక్షులు బందు గురవయ్య సన్మానించిన మంత్రివర్యులు. అలాగే కూటమి ప్రభుత్వం గడిచిన సంవత్సర కాలంలో అభివృద్ధి మరియు సంక్షేమం దిశగా నడిపిస్తున్న మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

## చీరాలలో స్త్రీ శక్తి పథకం: ఉచిత బస్సును ప్రారంభించిన ఎమ్మెల్యే



**చీరాల,పెన్ పవర్,ఆగస్టు15**

చీరాల ఆర్టీసీ బస్టాండ్లో శుక్రవారం స్త్రీ శక్తి పథకం కింద ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభమైంది. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, కలెక్టర్ వెంకట మురళి, ఎమ్మెల్యేలు ఏలూరి సాంబశివరావు, నరేంద్ర వర్మ రాజు, మద్దులూరి మాల కొండయ్య, ఎంపీ తేనేటి కృష్ణ ప్రసాద్ , చీరాల తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మద్దులూరి మహేందర్ నాథ్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ పథకం మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తుంది. ఈ కార్యక్రమంలో అదికారులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## సీఎం.ఆర్.ఎఫ్ సాయం పంపిణీ చేసిన ప్రత్తిపాటి

### రూ.14.24 లక్షల విలువైన చెక్కుల్ని లబ్ధిదారులకు అందించిన మాజీమంత్రి



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఆగస్టు 15:**

చిలకలూరిపేట : మాజీమంత్రి ,శాసనసభ్యులు ప్రత్తిపాటిపుల్లారావు స్వాతంత్ర్య దినోత్సవాన పలువురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థికసాయం అందించారు. శుక్రవారం తన నివాసంలో పేట మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన 26మందికి రూ.14,24,962ల విలువైన సీఎం.ఆర్.ఎఫ్ చెక్కుల్ని స్వయంగా అందించారు. వివిధ రకాల అనారోగ్య సమస్యలు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నవారు, వారి కుటుంబసభ్యులు ప్రత్తిపాటి చేతులమీదుగా చెక్కులు స్వీకరించి, ముఖ్యమంత్రి చంద్రబాబుకు, ఎమ్మెల్యే ప్రత్తిపాటికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు.

## స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్ వి.టి ప్రసాద్ కు ప్రశంస

**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఆగస్టు 14**

జిల్లాలోని చందోలు పోలీస్ స్టేషన్ స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న వి. టి ప్రసాద్ కు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ జిల్లా ఎస్పీ తుషార్ డూడి, జిల్లా కలెక్టర్ జే వెంకట మురళి బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ, చీరాల ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని బాపట్ల మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రసాద్ కు ప్రశంస పత్రాన్ని అందజేసే అభినందనలు తెలిపారు.

